# GENIUS HIGH SCHOOL BHONGIR

## అవగాహన ప్రతిస్పందన (గద్యాంశ పరీక్ష)

తరగతి : తొమ్మిది. తేదీ; 23.01.2022

విషయం : తెలుగు మార్కులు : 10

I. ఈ క్రింది గద్యాంశమును చదివి, దాని ఆధారంగా క్రింద ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను ఒకటి లేదా రెండు వాక్యాలలో మీ జవాబు పత్రం లో రాయండి. 10 x 1 = 10 మార్కులు.

హిందూ మహాసముద్ర ప్రాంతంలోని సీషెల్స్, మారిషస్, శ్రీలంక దేశాల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల చేపట్టిన పర్యటన వ్యూహాత్మకంగా కీలకమైంది. ఈ సౌహార్దం యాత్ర ద్వైపాక్షిక సంబంధాల్ని మరింత పెంచడంలో ఓ ముందడుగుగా చెప్పాలి. భారత్ కు ఇరుగుపొరుగు ప్రపంచంతో సంబంధాల్ని సుసంపన్నం చేసుకోవడానికి, స్నేహ హస్తం అందుకోవడానికి ప్రధాని పరితపిస్తున్న తీరు ప్రశంసనీయం. ఓవైపు హిందూ మహాసముద్రం ప్రాంతంలో తిష్ట వేసిన చైనా ఆధిపత్యానికి అడ్డుకట్టవేసి ఇ దక్షిణాసియాలో భారత్ కు ఉన్న ప్రాధాన్యాన్ని మరింత ఇనుమడింప చేయడంలో తనదైన దౌత్య పాటవాన్ని ప్రదర్శించడంలో ప్రధాని అనుసరిస్తున్న పేటు అమోఘం.

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల హిందూ మహాసముద్ర ప్రాంత దేశాలైన శ్రీలంక, సీషెల్స్, మారిషస్ పర్యటన వెనుక ఉన్న ఉద్దేశం ప్రత్యేకించి హిందూ మహాసముద్ర ప్రాంతంపై మారిటైమ్ పవర్ పునరుద్ధరణకే అని భావించొచ్చు. సీషెల్స్, మారిషస్ దేశాల్లో ఇందిరాగాంధీ అనంతరం పర్యటించినది ప్రధాని మోడీ మాత్రమే.1987 లో ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ శ్రీలంకలో పర్యటించగా , ఆ తర్వాత కాలంలో లో అక్కడ పర్యటించిన ప్రధాని కూడా మోడీయే. హిందూ మహాసముద్రం ప్రాంతంలో సైనిక కార్యకలాపాల విస్తరణతో పాటు ఆర్థిక సంబంధాల్ని మెరుగుపరచుకోవల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలతో చైనా గడిచిన దశాబ్ద కాలంలో ఆర్థిక సంబంధాల్ని మెరుగుపరచు కుంది. 2013 లో శ్రీలంక, మారిషస్ దేశాలకు సంబంధించి భారత్ తర్వాత రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా నిలిచింది. దశాబ్దానికి ముందు శ్రీలంక వాణిజ్యంలో చైనా వాటా 3 శాతం కాగా ప్రస్తుతం అది 11 శాతానికి చేరింది. హిందూ మహాసముద్రం ప్రాంతంలో భారత్ కు పెద్ద పొరుగుదేశం శ్రీలంక. గత పదేళ్ల కాలంలో మహీంద్రా రాజపక్సే హయాంలో చైనా వైపే మొగ్గు చూపింది. ఇప్పుడు మైత్రి పాల సిరిసేన నాయకత్వంలో ఆదేశం భారత్ తో స్నేహ హస్తాన్ని అందుకోవాలని ఆశిస్తోంది. సముద్ర జలాల భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో సహకారానికి ఉవ్విళ్లూరుతోంది

## ప్రశ్నలు

1) భారత ప్రధాని చేస్తున్న ప్రశంసనీయమైన ప్రయత్నం ఏమిటి?

2) భారత ప్రభుత్వం గుర్తించిన అవశ్యక విషయాలు ఏమిటి? ఈ ప్రాంతంలో?

3) శ్రీలంక ప్రభుత్వం భారత్ నుండి ఎటువంటి సహాయం కోరుకుంటుంది.

4) ప్రధాని నరేంద్ర మోడీ గారు వ్యూహాత్మక పర్యటన ఏ దేశాల్లో జరిగింది? ఎందుకు ?

5) చైనా ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయడానికి మోడీ గారు అనుసరించిన తీరు ఏమిటి?

6) హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల పర్యటన వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి?

7) 1987లో శ్రీలంకను పర్యటించిన ప్రధాని ఎవరు?

8) శ్రీలంక వాణిజ్యంలో చైనా వాటా ఎంత శాతం నుండి ఎంత శాతానికి పెరిగింది?

9) సీషెల్స్, మారిషస్ దేశాలను పర్యటించిన ప్రధానులు ఎవరు?

10) "దశాబ్దం "ఏ సమాసం?

-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=-=